## ఎన్ని అడ్డంకులొచ్చినా 42 శాతం ఇచ్చి తీరుతాం..
# బీసీ బంద్ లో మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ విజయవంతంగా కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొంటున్నాయి. ఆర్టీసీ బస్సులు ఎక్కడిక్కడ డిపోల్లో నిలిచిపోయాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులపై కేంద్ర

-3 లో


# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

ఆదివారం 19 అక్టోబర్ 2025 పేజీలు 8






## 42 శాతం బీసీ రిజర్వేషన్‌ల బంద్‌కు...
# అన్ని పార్టీల మద్దతు
## ఇంతకు ఈ బంద్ ఎవరికి వ్యతిరేకం..?

- బీసీ రిజర్వేషన్ల బంద్‌కు అన్ని ప్రధాన పార్టీలు మద్దతు..
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ అనుకూలమే మరి బంద్ దేనికి..?
- బీసీ హక్కుల పేరుతో రాజకీయ నాటకం అంటూ బీసీ సంఘాల విమర్శలు..
- బంద్ ముఖ్యం కాదు 42 శాతం అమలుపై చర్యలు చేపట్టాలి:బీసీ నాయకులు స్పష్టం..

కూకట్‌పల్లి, పెన్ పవర్, అక్టోబర్ 18:బీసీలకు 42 శాతం రిజర్వేషన్ డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బంద్‌లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.. బంద్‌కు అన్ని రాజకీయ పక్షాలు మద్దతు ప్రకటించడంతో, "ఈ బంద్ ఎవరికీ వ్యతిరేకంగా..?" అనే ప్రశ్నలు బీసీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది..బీసీ రిజర్వేషన్ల డిమాండ్‌కు కేంద్రం, రాష్ట్రం రెండూ అనుకూలంగా స్పందించిన నేపథ్యంలో, బంద్ యొక్క లక్ష్యం, గందరగోళంగా తయారైంది.. మరోవైపు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరియు తెలంగాణ బీజేపీ కూడా బీసీ బంద్‌కు మద్దతు తెలపడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.. అసలు ఈ బంద్ ఎవరికి వ్యతిరేకం..? రాజకీయ పార్టీలు మొత్తం ఒక్కసారిగా మద్దతు తెలపడంతో, అసలు పోరాటం ఎవరిపైన చేస్తున్నారని బీసీ సంఘాల్లో చర్చ మొదలైంది..

### కపటప్రేమతో నాటకమా..? బీసీ నాయకుల విమర్శలు..

బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఎన్నికల సమయంలో బీసీలకు మద్దతు చూపే పార్టీలు, అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం బీసీల అభ్యున్నతి గురించి మరిచి పోతున్నాయని. ఇప్పుడు బంద్‌కు మద్దతు తెలపడం కేవలం రాజకీయ డ్రామా మాత్రమే అంటూ విమర్శలు వస్తున్నాయి.. బీసీలతో ఆటలాడే ఈ కపటప్రేమను ప్రజలు గుర్తించాలని, బీసీ నాయకులు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. బీసీలకు న్యాయం జరగాలంటే, కేవలం బంద్‌లు, ప్రకటనలు కాదు చట్టపరమైన చర్యలు అవసరం. అధికార పార్టీలు నిజంగా మద్దతుగా ఉంటే, అసెంబ్లీలో తీర్మానం తీసుకురావాలి. ఆ చర్యే బీసీలకు నిజమైన మద్దతు అవుతుంది అన్నారు..

### పోరాటం బీసీల హక్కుల కోసం.. రాజకీయం కోసం కాదు..

బీసీ సామాజిక వర్గాల ప్రజలకు పిలుపునిస్తూ బంద్ అనేది రాజకీయ పోరాటం కాదని, సామాజిక న్యాయం కోసం చేస్తున్న బీసీల హక్కుల ఉద్యమం అంటూ పలు బీసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు.. పార్టీల నాటకాలకు లోనవకుండా బీసీ సమాజం ఏకమవ్వాలని స్పష్టం చేశారు..

# ప్రతి శనివారం..! ట్రాఫిక్‌తో నరకమే..!




సూరారం విలేజ్ వెళ్ళేదారిలో, శనివారం సాయంత్రం ట్రాఫిక్ జామ్..

- సూరారం విలేజ్ రహదారిపై వారాంతపు సంత నిర్వహణ..
- గంటల తరబడి ట్రాఫిక్ జామ్..! వాహన దారులే ట్రాఫిక్ కంట్రోలర్స్..
- 100 ఫీట్ల రహదారిలో సంతతో పాటు.. రోడ్డుకు ఇరువైపులా శాశ్వత దుకాణాలు..

-2 లో

# ఆ బిల్లుపై కేంద్రం మనసు పెడితేనే బీసీలకు న్యాయం

- ఆమనగల్లులో బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంద్
- బంద్‌కు మద్దతు ప్రకటించిన మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి
- 42% బీసీ రిజర్వేషన్లకు కేంద్రమే అడ్డంకి అని మంత్రి ఆరోపణ



హైదరాబాద్ పెన్ పవర్:బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, కావాలనే అడ్డుపడుతోందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పంపిన రిజర్వేషన్ల బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని, కేంద్రం చొరవ తీసుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.బీసీ ఐక్య వేదిక పిలుపు మేరకు

-3 లో



సూరారం విలేజ్ వెళ్ళేదారిలో, శనివారం సాయంత్రం ట్రాఫిక్ జామ్..

# ప్రతి శనివారం..! ట్రాఫిక్‌తో నరకమే..!

- సూరారం విలేజ్ రహదారిపై వారాంతపు సంత నిర్వహణ..
- గంటల తరబడి ట్రాఫిక్ జామ్..! వాహన దారులే ట్రాఫిక్ కంట్రోలర్స్..
- 100 ఫీట్ల రహదారిలో సంతతో పాటు.. రోడ్డుకు ఇరువైపులా శాశ్వత దుకాణాలు..

**జీడిమెట్ల, పెన్ పవర్, అక్టోబర్ 18:** ఓవైపు పండుగ సీజన్, మరోవైపు దీపావళి పండుగకి విచ్చలవిడిగా క్రాకర్స్ దుకాణాల సందడి, దీనికి తోడు, మియాపూర్ హైవేను కలిపే 100 ఫీట్ల రహదారిలో వారాంతపు సంత నిర్వహణ, వెరసి వాహన దారులు, పాదచారులకు ట్రాఫిక్ జామ్‌తో నరకం చూస్తున్నారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ పరిధిలోని సూరారం గ్రామానికి వెళ్ళేదారి 100 ఫీట్ల రహదారిపై, ప్రతి శనివారం వారాంతపు సంత నిర్వహణతో గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌తో ప్రజలు నరకం చూస్తున్నారు.. దీనికితోడు సంబంధిత రహదారి మియాపూర్ హైవేను కలిపే షార్ట్ కట్ దారి అవ్వడంతో వాహనాల రద్దీ మరీ విపరీతంగా ఉంటుంది.. అయితే శనివారం దాదాపు రెండు గంటలు వాహనాల రద్దీ తోపాటు, వారాంతపు సంతకు వచ్చిన ప్రజలు నడిచే దారిలేక ట్రాఫిక్‌లో ఇరుక్కు పోయారంటే, ఏమేరకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో గమనించవచ్చు..



సూరారం విలేజ్ రోడ్డులో, బ్రిడ్జ్‌పై శాశ్వత మార్కెట్..

## రహదారిపై సంతతో పాటు.. శాశ్వత మార్కెట్..

సూరారం క్రాస్ రోడ్డులో రద్దీ సంగతి తెలిసిందే..! దీనికి తోడు సబ్ రిజిస్టార్ కార్యాలయం నుండి సూరారం విలేజ్‌కి వెళ్లేదారి మియాపూర్ హైవేను కలిపే 100 ఫీట్ల హెచ్ఎండిఏ రోడ్డులో, వారానికోసారి ఈ ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు, పాదచారులు నరకం చూస్తున్నారు.. సూరారం వెళ్ళేదారిలో ఉన్న పెద్దచెరువు కట్టుకాలువపై ఉన్నబ్రిడ్జ్ విశాలంగా ఉన్నప్పటికీ..! స్థానిక "చోటా మోటా" నాయకుల పెత్తనంతో బ్రడ్జ్‌కి ఇరువైపులా శాశ్వత కూరగాయల మార్కెట్‌తో పాటు, ప్రతీ శనివారం వారంతపు సంత నిర్వహణతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. ఈ విషయంపై జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు త్వరితగతిన ట్రాఫిక్ జామ్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని స్థానికులు, రహదారిపై ప్రయాణించే వాహన దారులు కోరుతున్నారు..

**ఈ వారాంతపు సంత నిర్వహణ, మస్తాన్ బిల్డర్స్ 60 ఫీట్ల రోడ్డునుండి, సూరారం గ్రామానికి వెళ్ళేదారి, లక్ష్మినగర్ వరకు, సబ్ రిజిస్టార్ ఆఫీస్ నుండి, లక్ష్మినగర్ వరకు, వారాంతపు సంత విస్తరించడం.. ట్రాఫిక్ రద్దీ విపరీతంగా ఉంటుంది.. ఇప్పటికే జీహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో 100 ఫీట్ల రోడ్డు ఆక్రమణతో అక్రమ కట్టడాలు, బ్రడ్జ్‌పై శాశ్వత మార్కెట్, శనివారం వారాంతపు అంగడి, వెరసి, ట్రాఫిక్ జామ్‌తో ప్రజలు నరకం చూస్తున్నారు.. జీడిమెట్ల ట్రాఫిక్ యంత్రాంగం, జీహెచ్ఎంసి సర్కిల్-26 అధికారులు తక్షణమే రహదారిలో ట్రాఫిక్ జామ్ నియంత్రణకి చర్యలు చేపట్టాలని వాహన దారులు కోరుతున్నారు.**



100 ఫీట్ల రోడ్డులో ఉన్న బ్రిడ్జ్‌పై శ్వాశ్వత కూరగాయల మార్కెట్‌తో పాటు, వారాంతపు సమత..

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కై.. ప్రగతినగర్‌లో బంద్..





**దుండిగల్, పెన్ పవర్, అక్టోబర్ 18:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా పిలుపునిచ్చిన బంద్ నేపథ్యంలో, ప్రగతినగర్ బంద్ కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి దండుగుల స్వామి ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ విజయవంతం అయింది.. దండుగుల స్వామి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో బీసీలు కీలకపాత్ర పోషిస్తున్నారని..! అయినప్పటికీ రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో బీసీలు ఇప్పటికీ వెనుకబడి ఉన్నారని అన్నారు.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం సమాజ న్యాయం సాధనకోసం తలపెట్టిన ఈ బంద్ కార్యక్రమం ఎవరికీ వ్యతిరేకత కాదని తెలిపారు.. బీసీలకు సమాన అవకాశం కోసం చేసే న్యాయ పోరాటం మాత్రమేనని, ప్రభుత్వం బీసీల ఆవేదనను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలి" స్వామి పిలుపునిచ్చారు..ప్రజలు, వ్యాపారవేత్తలు, యువత నుండి భారీగా మద్దతు చేశారని దండుగుల స్వామి తెలిపారు.. ఈ కార్యక్రమంలో అరిగే ముత్యాలు, ఉప్పు జస్వంత్, నీరుడి యాదగిరి, రామ్ చరణ్, యాదగిరి, బిక్షపతి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# నా మాట తప్పయితే రాజకీయ సన్యాసం తీసుకుంటా: ఈటల రాజేందర్

**52 శాతం ఉన్న బీసీలను 42 శాతంగా చూపించారన్న ఈటల**

**తమిళనాడు తరహాలో సర్వే చేసి బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్**

**గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు బీసీలను వంచించాయని విమర్శ**



**హైదరాబాద్ పెన్ పవర్:**బీసీ రిజర్వేషన్ల విషయంలో తాను చేసిన ఆరోపణలు అవాస్తవమని తేలితే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని, ఎక్కడైనా చర్చకు సిద్ధమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. బీసీ బంద్‌లో భాగంగా జూబ్లీ బస్టేషన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బీసీల విషయంలో అనుసరిస్తున్న వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

బీసీ రిజర్వేషన్లను అమలు చేయడం సాధ్యం కాదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రకటించారని ఈటల గుర్తుచేశారు. వాస్తవాలు తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం చెబుతున్న బీసీ జనాభా లెక్కలు పూర్తిగా తప్పులతడక అని, 52 శాతం ఉన్న బీసీలను 42 శాతంగా చూపడం కాకి లెక్కలు చెప్పడమేనని విమర్శించారు. ప్రభుత్వం నామమాత్రంగా కమిషన్లు వేస్తోందే తప్ప, వాటిని అమలు చేయడంలో నిజాయతీ చూపడం లేదని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా బీసీల విషయంలో ఇలాగే వ్యవహరించిందని ఈటల విమర్శించారు. కేసీఆర్ హయాంలో సర్వేలు చేసి, కమిషన్లు వేసినా చిత్తశుద్ధి లేకపోవడం వల్లే బీసీలకు న్యాయం జరగలేదని అన్నారు. "తమిళనాడులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు సమగ్ర సర్వే జరిపి, ఆ నివేదికను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చడం వల్లే అక్కడ రిజర్వేషన్లు పక్కాగా అమలవుతున్నాయి. తెలంగాణలో కూడా అదే విధానాన్ని పాటించాలి" అని ఆయన డిమాండ్ చేశారు.

తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారని, ఆయన కేబినెట్‌లో 27 మంది ఓబీసీ మంత్రులు ఉన్నారని ఈటల గుర్తుచేశారు. మాదిగ రిజర్వేషన్ల విషయంలో

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత కూడా బీజేపీ ప్రభుత్వానిదేనని తెలిపారు. "బీసీలు యాచించే స్థాయిలో లేరు, శాసించే స్థాయికి ఎదగాలి. ప్రాంతీయ పార్టీలతో ఆ కుటుంబాలకే అధికారం దక్కుతుంది తప్ప బీసీలకు మేలు జరగదు" అని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు.

## ఎన్ని అడ్డంకులొచ్చినా 42 శాతం ఇచ్చి తీరుతాం..

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా మంత్రి వాకిటి శ్రీహరి బీసీ బంద్ లో పాల్గొన్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్ పక్కన ముషీరాబాద్ డిపో2 వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు మంత్రి. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బిల్లులను కేంద్రం వెంటనే ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వాకిటి శ్రీహరి 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇచ్చే కమిటీ మెంట్ తమకు ఉందన్నారు. అధికారంలో ఉండి కూడా బంద్ లో పాల్గొన్నామని చెప్పారు వాకిటి. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీనవర్గాల పక్షాన ఉంటుందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ పై బీఆర్ ఎస్ అనవసర ఆరోపణలు చేస్తుందన్నారు.

బీఆర్ఎస్ హయాంలో ముగ్గురు బీసీ మంత్రులు ఉన్నా కూడా 50 శాతం రిజర్వేషన్లు చాలని ఎన్నికలకు పోయిన మీరా తమ గురించి మాట్లాడేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు తమపై అబండాలు వేసి పబ్బం గడుపుతున్నారని ఫైర్ అయ్యారు. ఎవ్వరు ఎన్ని ఆరోపణలు చేసినా.. అసత్య ప్రచారాలు చేసినా 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇచ్చి తీరుతమన్నారు మంత్రి వాకిటి

## ఆ బిల్లుపై కేంద్రం మనసు పెడితేనే బీసీలకు న్యాయం

- మొదటి పేజి తరువాయి

ఆమనగల్లు పట్టణంలో జరిగిన బంద్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే నారాయణరెడ్డి హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ రిజర్వేషన్ల కోసం మరో ఉద్యమం జరగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు."రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు మా ముఖ్యమంత్రి దేశంలోనే ఆదర్శంగా కులగణన చేపట్టారు. ఆ నివేదిక ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఇచ్చి గవర్నర్‌కు పంపాము. అయితే ఈ ఫైల్ రాష్ట్రపతి వద్ద నిలిచిపోయింది. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు గమనించాలి. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని జూపల్లి వివరించారు. తరతరాలుగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలు వెనుకబడిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ, బీసీ ఐక్య జేఏసీ చేపట్టిన బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు శివలింగం, అల్లాజీ, బాలకృష్ణయ్య, కేశవులు, వెంకటేశ్, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ షాపులకు 60 వేల దరఖాస్తులు.. ఒక్కో షాపునకు సగటున 23 దరఖాస్తులు.. 23న లక్కీ డిప్

- ఒక్కో దరఖాస్తుకు 3 లక్షల ఫీజు
- అప్లికేషన్ ఫీజుగా సర్కారుకు 18 వందల కోట్లు
- 2,620 మద్యం షాపులకు టెండర్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శనివారం (అక్టోబర్ 18) సాయంత్రం 4 గంటల వరకు 60 వేల దరఖాస్తులు వచ్చాయి. లాటరీ పద్ధతిలో లైసెన్సులు కేటాయించేందుకు ఆబ్కారీ శాఖ సెప్టెంబర్ 25న నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. నిన్నటి వరకు మందకొడిగా దరఖాస్తుల పర్వం కొనసాగింది. శుక్రవారం (అక్టోబర్ 17) ఒక్క రోజే 25 వేల దరఖాస్తులు వచ్చాయి. శనివారం మరో పది వేల మంది వైన్స్ షాపుల కోసం అప్లికేషన్లు పెట్టుకున్నారు. ఒక్కో దరఖాస్తుకు రూ.3 లక్షల చొప్పున నాన్ రిఫండెబుల్ ఫీజును వసూలు చేసింది. దరఖాస్తుల ద్వారా ప్రభుత్వానికి 18 వందల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన మద్యం టెండర్లకు లక్షా 32 వేల దరఖాస్తులు వచ్చాయి. వీటి ద్వారా 2,645 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ సారి రూ. 3 వేల కోట్ల అప్లికేషన్ ఫీజు వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది.

2023లో అసెంబ్లీ, 2024లో పార్లమెంటు ఎన్నికలు ఉండటంతో భారీగా దరఖాస్తులు వచ్చాయనే వాదన ఉంది. దీనికి తోడు అప్లికేషన్ ఫీజు కూడా రూ. రెండు లక్షలుగా ఉండటం కూడా కారణమంటున్నారు. ఈ సారి దానిని రూ.3 లక్షలకు పెంచారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అయినప్పటికీ దర ఖాస్తుల సంఖ్య బాగా పడిపోవడం గమనార్హం. నుంచి మొదలైన ప్రయాణాలుఅక్టోబర్16 వరకు 20 రోజుల్లో సుమారు

25 వేల దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. శు క్రవారం రాత్రివరకు మరో 25 వేల దరఖాస్తులు రావడంతో మొత్తం దరఖాస్తులు 50వేల వరకు చేరాయి.శనివారం మరో పది వేల దరఖాస్తులు వచ్చాయి. ఇదిలా ఉండగా హైదరాబాద్ లోని ఒక మద్యం దుకాణానికి కేవలం ఒకే ఒక్క దరఖాస్తు వచ్చినట్టు తెలిసింది. రిజర్వ్డ్ దుకాణాలకూ గతంతో పోల్చితే దరఖాస్తులు తగ్గినట్టు సమాచారం. వ్యాపారులు సిండికేట్లుగా మారి కొన్నే దరఖాస్తులు వేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

# సంగారెడ్డి జిల్లా అందోల్ లో అగ్నిప్రమాదం.. పూర్తిగా కాలి ధ్వంసమైన ఫైర్ వర్క్స్ గోడౌన్..




**హైదరాబాద్ పెన్ పవర్:**సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. జిల్లాలోని అందోల్ గ్రామ శివారులో ఉన్న ఫైర్ వర్క్స్ గోడౌన్ లో అగ్నిప్రమాదం జరిగింది. శనివారం ( అక్టోబర్ 18 ) జరిగిన ఈ ప్రమాదంలో ఫైర్ వర్క్స్ గోడౌన్ పూర్తిగా కాలి ధ్వంసం అయ్యింది. ఈ ఘటనలో లక్షల్లో ఆస్థి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అయితే.. ప్రాణనష్టమేమీ జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.ప్రమాదం జరిగిన సమయంలో పెద్ద శబ్దం రావడంతో ఉలిక్కిపడ్డారు స్థానికులు. గోడౌన్ పరిసరాలలో దట్టమైన పొగ కమ్మేసింది. దీపావళి వేళ ప్రమాదం జరగడంతో యజమాని కుటుంబంలో విషాదం నెలకొంది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్ లోని పాతబస్తీలోని ఓ స్వీట్ షాపులో అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం ( అక్టోబర్ 17 ) జరిగిన ఈ ప్రమాదంలో లక్షల్లో నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. పాతబస్తీ చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోక్ క్లాక్ టవర్ సమీపంలో ఉన్న ఓ ఆప్టికల్ అండ్ స్వీట్ షాపులో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో షాపులోని లక్షలు విలువజేసే వస్తువులు అగ్నికి ఆహుతైనట్లు సమాచారం. ఈ ఘటనపై ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు స్థానికులు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.

## మొజాంబిక్ లో ఘోర బోటు ప్రమాదం.. ముగ్గురు భారతీయులు మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:**తూర్పు ఆఫ్రికా దేశమైనమొజాంబిక్ లో ఘోర ప్రమాదం చోటుచే సుకుంది. బీరా పోర్టు సమీపంలో భారతీయులతో వెళ్తున్న ఓ బోటు బోల్తాపడటంతో ముగ్గురు చనిపోయారు. మరో ఐదుగురు గల్లంతయ్యారు. మరో ఆరుగురిని అధికారులు రక్షించారు. సముద్రంలో లంగరు వే సిఉన్న ఓ ఆయిల్ ట్యాంకర్లోకి సిబ్బందిని తరలించేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనను మొజాంబిక్లోని భారత హైకమిషన్ ధృవీకరించింది. ఈ మేరకు మృతుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేసింది. సముద్రంలో లంగరు వేసి ఉన్న ఒక ఆయిల్ ట్యాంకర్ లోకి సిబ్బందిని తరలించేందుకు 14 మందితో ఒక బోటు బయలుదేరింది. శుక్రవారం ( అక్టోబర్ 18 ) శుక్రవారం బీరా పోర్టు సమీపంలో ప్రమాదం జరిగింది. సిబ్బందిని తరలించే సమయంలో అనుకోకుండా బోటు నీటిలో బోల్తా పడింది. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు చేపట్టారు అధికారులు.ఈ ప్రమాదంలో ఆరుగురు భారతీయులు సురక్షితంగా బయటపడగా.. ముగ్గురు మరణించారు. ఒకరు బీరలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గల్లంతైన మరో ముగ్గురి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## బీసీ కోటాపై త్వరలో ప్రధాని మోదీని కలుస్తాం.. అంబర్ పేటలో పీసీసీ చీఫ్ బైక్ ర్యాలీ



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ వ్యాప్తంగా బీసీ బంద్ విజయవంతంగా కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొంటున్నాయి. ఆర్టీసీ బస్సులు ఎక్కడిక్కడ డిపోల్లో నిలిచిపోయాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా మంత్రులు కూడా బంద్ లో పాల్గొన్నారు. మంచిర్యాలలో మంత్రి వివేక్ వెంకటస్వామి, జగిత్యాలలో అడ్లూరి లక్ష్మణ్, ఆర్టీసీ క్రాస్ రోడ్ దగ్గర వాకిటీ శ్రీహరి,ఖమ్మంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొనగా.. అంబర్ పేటలో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్. ఎమ్మెల్యే దానం నాగేందర్ తో కలిసి బైక్ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..బీసీ బంద్ విజయవంతం అయ్యిందన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీకి ఉన్నంత చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంది కాబట్టే అసెంబ్లీలో ఆమోదించామన్నారు.బీసీరిజర్వేషన్లపై సీఎం రేవంత్ ఆధ్వర్యంలో త్వరలోనే ప్రధాని మోదీని కలుస్తామన్నారు.

## ఆర్టీసీ బస్సు, బైకు ఢీ..వ్యక్తి మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**
శ్రీకాకుళం పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఆర్టీసీ బస్సు ఢీ కొన్న ఘటనలో బైక్ పై వెళుతున్న వి. సత్యనారాయణ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఆర్ట్ కళాశాల రోడ్డు నుంచి డే అండ్ నైట్ వైపు వెళ్తున్నఅతన్ని ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి అతి వేగంగా వచ్చిన బస్సు ఢీకొట్టింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు.

## బీసీ రిజర్వేషన్లపై బంద్.. పలు దుకాణాలపై రాళ్ల దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:**బీసీ రిజర్వేషన్ల సాధనకు హైదరాబాద్ లో బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు చేపట్టిన బంద్ కొన్ని ప్రాంతాల్లో ఉద్రిక్తంగా మారింది. విద్యానగర్ నుంచి.. బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో బీసీ సంఘాల నేతలు, కార్యకర్తలు నల్లకుంట మీదుగా బర్కత్ పురా డిపోకు ర్యాలీగా వెళ్లారు. ఈ క్రమంలో రహదారిలో తెరిచి ఉన్న.... వ్యాపార దుకాణాలు మూసివేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. పలు దుకాణాలపై రాళ్లు రువ్వారు. నల్లకుంట బజాజ్ షోరూం అద్దాలను పగలగొట్టారు. బర్కత్పురాలో తెరిచి ఉన్న ఓ టిఫిన్ సెంటర్ పై రాళ్ల దాడి చేసిన నిరసనకారులు స్థానికంగా ఉన్న పెట్రోల్ బంకును మూసివేయాలని ఒత్తిడి చేశారు.

## ఆరోగ్యకర జీవితానికి స్వచ్ఛమైన గాలి అవసరం




**హైదరాబాద్ పెన్ పవర్:**ఆరోగ్యకరమైన జీవితానికి స్వచ్ఛమైన గాలి అవసరమని మండల పరిపాలన అధికారి శ్రీనివాసులు, సి.బెలగల్ పంచాయతీ కార్యదర్శి శ్యామలమ్మ అన్నారు. శనివారం సి.బెలగల్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్యామలమ్మ అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకరమైన జీవితంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాయు కాలుష్యాన్ని అరికట్టి, ప్రకృతిని కాపాడుకుందాం అని, చెట్లను పెంచడం ద్వారా గాలి నాణ్యత పెరుగుతుందని తద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోవచ్చని తెలిపారు. పెరుగుతున్న కాలుష్యంపై ప్రజల ఆరోగ్యాలపై ప్రభావం చూపిస్తుందని కాలుష్యంపై ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని, ప్రతి శ్వాసకు స్వచ్ఛమైన గాలి అవసరమని, స్వచ్ఛమైన గాలి మన హక్కుని తెలిపారు. అనంతరం ప్లాస్టిక్ వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం తడి చెత్త, పొడి చెత్త మరియు వాటి నుంచి తయారయ్యే కృత్రిమ ఎరువుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ వెంకటరమణ, ఉపాధి హామీ సిబ్బంది, కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ద్రోహి కాంగ్రెస్ పార్టీ

**జగిత్యాల పెన్ పవర్:**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండ అడ్డుకుంటుందని బిజెపికి వ్యతిరేకంగా చేస్తున్న బందు ఇదని ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. 2023 లో ఎన్నికల ముందు కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి బీసీల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చట్టంతో చెలగాటమాడి బీసీలకు తీరని మోసం చేసిందని బీసీల ద్రోహిగా కాంగ్రెస్ పార్టీ మిగిలిపోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలపై ప్రేమ లేదని అందుకే 56% ఉన్న బీసీలకు రెండు మంత్రి పదవులు మాత్రమే ఇచ్చారని అన్నారు. కానీ 2023 ఎన్నికల్లో బీజేపీగెలిస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన ఏకైక పార్టీ బీజేపీ అన్న విషయం మంత్రి భట్టి గుర్తుంచుకోవాలని అన్నారు. జీవో నెంబర్ 9పై ఉత్తర్వులు వచ్చిన రోజే తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకొని తెలంగాణ బీసీలను ఆశల పల్లకిలో ఊరేగించి ఇప్పుడు ఉసురు మనిపించారని ఎద్దేవా చేశారు. బీసీలకు పరిపాలన చేతకాదని వారికి నాయకత్వ లక్షణాలు లేవని పాలించడానికి రెడ్లు లేదా వెలమలు మాత్రమే అర్హులని వందల ఏళ్లుగా రెడ్ల ఏలుబడిలోనే బీసీలు ఉన్నారని గతంలో బీసీలను అవమాన పరిచిన ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ఇప్పుడు 42 శాతం అంటూ మరోసారి మోసం చేసి అవమానించారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన బిసి బిల్లు లోపభూయిష్టంగా ఉందని అందులో ముస్లింకు 10శాతం కలపడం దారుణమని మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చట్టబద్ధం కాదని హైకోర్టు సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు గ్యారంటీల అమలు విషయంలో విఫలం అయినందున ఎన్నికలకు వెళితే ఓటమి చెందుతామనే భయంతో కొర్రీలు పెడుతున్నారని అన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే జీవో నెంబర్ 9 పైన హైకోర్టుకు వెళ్ళింది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు అని దీనికి బిజెపిని నిందించడం సూర్యుడు పై ఉమ్మి వేయడం లాంటిదేనని అన్నారు.ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి నాయకులు గంగుల కొమురెల్లి చింతకింది అనసూయ తోడేటి గట్టయ్య కదారి జనార్దన్ తిరుమణి రమణారెడ్డి మంద భీమయ్య చింతకింది కిషోర్ మార్కొండ రాజిరెడ్డి రాజశేఖర్ రాజన్న రంగు సాగర్ పెద్ది భీరయ్య తిరుమణి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో తుగ్గలి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ

**13 వేల లంచం పుచ్చుకుంటూ అడ్డంగా బుక్.**
**బిల్లు ఫైలు క్లియరెన్స్ కోసం లంచం డిమాండ్.**
**వల పన్ని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ను పట్టుకున్న ఏసీబీ అధికారులు..**

**హైదరాబాద్ పెన్ పవర్:** దీపావళి పండుగకు ముందే తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో అవినీతి బాంబులు పేలాయి.వరుసగా ఎక్కడో ఒకచోట ప్రభుత్వ అధికారులు ఏసీబీకి చిక్కుతున్నా కూడా అధికారుల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. పత్తికొండ లోని పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఓ ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ రెడ్ హ్యాండెడ్ ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు.ఆర్డబ్ల్యుఎస్ ఏఈ నరేష్ తుగ్గలి ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ గా పనిచేస్తున్న ఏ.ఈ నరేష్ 13 వేల రూపాయలు లంచం పుచ్చుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు.ఎస్సీ కాలనీకి గ్రావెల్ రోడ్ బిల్లుల ఫైల్ క్లియరెన్ కోసం తుగ్గలి గ్రామానికి చెందిన ఎంపిటిసి రాజు ను ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ నరేష్ యం బుక్ రికార్డు చేయాలంటే రూ 13 వేలు డబ్బు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశాడు.అంత డబ్బు ఇచ్చుకోలేనని చెప్పినప్పటికీ వినిపించుకోకుండా డబ్బులు ఇస్తేనే రికార్డు నమోదు చేస్తానని చెప్పాడు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రోడ్డు వర్క్ చేసి ఏడాదైనా ఎం బుక్ రికార్డు చేయక న్యాయబద్ధంగా చేయాల్సిన పని అనవసరంగా సమయం గడుపుతూ వేధించినట్లు తెలుస్తోంది.దీంతో విసిగిపోయిన బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈకి డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం పక్క ప్లాన్ ప్రకారం ముందుగానే తుగ్గలి ఎంపిటీసీ రాజుకు ఏసీబీ అధికారులు కరెన్సీ నోట్లకు రసాయనాలు పూసి బాధితుడు చేతికి ఇచ్చారు.ఆ కరెన్సీనోటును తీసుకెళ్లి బాధితుడు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేష్ కు అందజేశారు.వెంటనే ఏసీబీ డీఎస్పీ సోమన్న బృందం,ఏఈ నరేష్ ఏసీబీ అధికారులకు అడ్డంగా చిక్కాడు. అనంతరం పట్టుబడిన అవినీతి అధికారి పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.విషయం స్థానికంగా పెద్ద సంచలనం అయ్యింది.లంచాలకు రుచి మరిగిన అవినీతి అధికారుల వెన్నులో వణుకు మొదలయ్యింది. లంచం ఏ ఉద్యోగి డిమాండ్ చేసిన కఠిన చర్యలు తప్పవని ఏసీబీ డిఎస్పి సోమన్న హెచ్చరించారు.ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారిని గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు తెలియజేశారు.

# బిసి హక్కులను కాలరాస్తున్న బీజేపీ

**జగిత్యాల పెన్ పవర్:**
కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ బిసిల హక్కులు హరించేలా కుట్రలు చేస్తుందని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ఆరోపించారు. శనివారం జగిత్యాల లో విజయలక్ష్మి మాట్లాడుతూజస్టిస్ ఫర్ బిసి బంద్ కార్యక్రమంలో భాగంగా బిసి బంద్ కు రాష్టంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతూ తెలిపిందన్నారు. బిసిలకు రిజర్వేషన్ కల్పించాలనే ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా బిసి ల హక్కులకై పోరాటం – హక్కుల సాధన కోసం డిక్లరేషన్ ప్రకటించిందన్నారు. బిసి సమాజంతో పాటు సబ్బండా వర్గాలన్నీ కాంగ్రెస్ పార్టీని ఆదరించి, అధికారం కట్టబెట్టాయని చెబుతూ...

అధికారంలోకి రాగానే దేశంలో ఎక్కడ లేని విధంగా గతంలో మునుపేన్నాడు లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రాష్ట్రం లో కులగనన చేపట్టారని తెలిపారు. 56 శాతం ఉన్న బిసి కులాలకు రిజర్వేషన్ కల్పించాలనే సదుద్దేశ్యంతో 42 శాతం రిజర్వేషన్ కల్పనకు నిర్ణయించి, దాని అమలుకు కృషి చేసిందన్నారు.

దీనిలో భాగంగా గత బీఆర్ఎస్ హయాంలో ఉన్న 50% స్లాబ్ ను ఎత్తివేటస్తూ నిర్ణయం



తీసుకుందని, 42% బిల్లు కోసం గవర్నర్ కు, రాష్ట్రపతి కకీ,ఉభయ సభల్లో తీర్మానం చేసి ఆమోదం కోసం పంపారాని విజయలక్ష్మి గుర్తు చేశారు. బిల్లు ఆలస్యం అవడంతో జీవో నెంబర్ 9 ద్వారా ఎన్నికల నిర్వహణ కు కూడా ప్రభుత్వం ప్రయత్నం చేసిందన్నారు.

42% రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర నాయకత్వం, ప్రభుత్వ పెద్దలు వెళ్లి ధర్నా చేసి బిసి రిజర్వేషన్ ల ఆకాంక్షను కేంద్రానికి చాటి చెప్పారన్నారు. మూడు పర్యాయలు ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ ఒక బిసి బిడ్డనని చెప్పుకుంటూ, బిసి ల ఆకాంక్షలపైనే నీళ్లు చల్లే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి ని స్వార్థ రాజకీయాలా కోసం పక్కన పెట్టారని ఆమే ఆరోపించారు.

ప్రధాని మోదీ కి బిసి లపై ప్రేమ ఉంటే, బిసి సమాజం పట్ల గౌరవం ఉంటే తక్షణమే పార్లమెంట్ లో బిసి బిల్లు ప్రవేశపెట్టి 9వ షెడ్యూల్ లో చేర్చి, మోదీ తో పాటు బిజెపి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకోవాలని విజయలక్ష్మి డిమాండ్ చేశారు. కక్ష్యపురితంగానే బీఆర్ఎస్, బీజేపీ లు కాంగ్రెస్ ప్రభుత్వం పై కుట్రలు చేస్తున్నాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న రాక్షస పాలన అంతం చేసి ప్రజా ప్రభుత్వం కు అధికారం కట్టబెట్టిన తెలంగాణ సమాజంకు కాంగ్రెస్ పార్టీ రుణపడి ఉంటుందన్నారు. బిసి హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కేంద్రం పై పోరాటం చేస్తూనే రాష్ట్ర ప్రభుత్వం అండతో హక్కుల సాధన దిశగా ముందుకు వెళ్తుందని ఆమె స్పష్టం చేశారు. న్యాయ స్థానాల్లో కూడా చిక్కులు లేకుండా ఉండేందుకు న్యాయానిపుణులతో ప్రభుత్వం చర్చలు జరిపి ఎన్నికలకు సిద్ధం అవడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తుందన్నారు.

# బీసీలకు బాసటగా కవిత కుమారుడు ఆదిత్య

**హైదరాబాద్, అక్టోబరు 18 పెన్ పవర్:**
తెలంగాణలో బీసీల రిజర్వేషన్ల కోసం ఉద్యమం కొనసాగుతోంది. 42 శాతం రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాలు ఆందోళన చేపట్టాయి. శనివారం నిర్వహించిన బంద్‌కు అన్ని పార్టీలు మద్దతు ప్రకటించాయి. అన్నీ పార్టీలు మద్దతు ప్రకటించడంతో బంద్ విజయవంతమైంది. అందరు నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. చిత్తశుద్ధితో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఓ కుర్రాడు అందర్నీ ఆకట్టుకున్నాడు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చే వరకు పోరాడతాం అంటూ ప్లకార్డు చేతపట్టి రోడ్లపైకి వచ్చాడు. ఆయనే కవిత పెద్ద కుమారుడు ఆదిత్య. వయసు 23 ఏళ్లు. కవిత కుమారుడిని రోడ్డుపై ధర్నాలో చూసిన వారంతా ఆశ్చర్యపోయారు. ఇప్పటి వరకు చదువుల్లో బిజిగా ఉన్న ఆదిత్య ఒక్కసారిగా ఆందోళనలో చూసిన వారంతా షాక్ అయ్యారు. కవితక్క వారసుడు వచ్చేశాడని అంటున్నారు. కేటీఆర్‌కు పోటీ ఇచ్చేందుకు ప్లాన్‌గానే ఆదిత్యను కీలకమైన సమయంలో కవిత తీసుకొచ్చారనే చర్చ సాగుతోంది. బీసీ సంఘాల బంద్‌లో ఆదిత్య పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది. కవిత ప్లాన్ ఏంటో కూడా చర్చించుకుంటున్నారు. బీఆర్ఎస్‌తో విభేదించిన కవిత జాగృతి పేరుతో ఆందోళన చేస్తున్నారు. ప్రస్తుతానికి పార్టీ నుంచి సస్పెండ్ అయిన తర్వాత తన రాజకీయ ప్రయాణం గురించి స్పష్టత ఇవ్వడం లేదు. కానీ ప్రజల్లో ఉండేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వాలకు తెలియజేస్తూ ప్రజల మన్ననలు పొందే ప్రయత్నంలో ఉన్నారు. అయితే ఆమె





అడుగులు పార్టీ పెట్టేలా ఉన్నాయంటూ విశ్లేషణలు వినిపిస్తున్నా అలాంటి ప్రకటన ఏది కూడా ఆమె నుంచి రాలేదు. ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ చాలా కాలమైంది. కానీ ఇంత వరకు దీనిపై స్పష్టత ఇవ్వలేదు. ప్రజల తరఫున పోరాటం చేసేందుకే తాను ఉన్నట్టు చెప్పుకొస్తున్నారు. అలాగని బీఆర్ఎస్‌కు దగ్గరయ్యే ప్రయత్నం కూడా చేయడం లేదు. దీంతో ఆమె ప్రయాణం ఎటు సాగుతుందని అంతా ఆలోచిస్తున్న టైంలో బీసీ సంఘాల బంద్ సందర్భంగా ఓ హింట్ ఇచ్చారని విశ్లేషకులు చెబుతున్నారు. ఆదిత్యను బంద్‌లోకి తీసుకురావడంతో ఆమె ప్లాన్ ఏంటో స్పష్టమవుతుందని తెలుస్తోంది. కచ్చితంగా రాజకీయ పార్టీ పెట్టబోతున్నట్టు సమాచారం. అందుకు బ్యాక్‌గ్రౌండ్ వర్క్ కూడా చేస్తున్నారట. అంతకంటే ముందు తన రాజకీయ వారసుడిగా ఆదిత్యను తీసుకొచ్చారని ఇదే ఆమె భవిష్యత్ రాజకీయాలపై ఇచ్చిన సంకేతమని విశ్లేషిస్తున్నారు. కేసీఆర్ తర్వాత బీఆర్ఎస్‌లో ఎవరి నాయకత్వాన్ని సహించేది లేదని చెప్పిన కవిత, పార్టీలో ఉంటూనే హరీష్, సంతోష్ లాంటి వాళ్లపై ఘాటు విమర్శలు చేశారు. పార్టీని బీజేపీలో విలీనం చేసేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. బహిరంగా వేదికలపై కవిత చేస్తున్న విమర్శలతో పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. పార్టీ పెట్టాలనే ఆలోచనతో ఆమె సొంత పార్టీలోనే రెబల్‌గా మారారని అనుకున్నారు. పార్టీ నుంచి బయటకు వచ్చిన తర్వాత అలాంటి ప్రకటన చేయలేదు. కానీ భవిష్యత్ వ్యూహాలపై హింట్‌లు ఇస్తూ వస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు బంద్ కు కవిత తనయుడు ఆదిత్య మద్దతునిచ్చారు. తన తల్లి కవితతో కలిసి ఖైరతాబాద్ చౌరస్తాలో బీసీల మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అవసరం ఉందని.. ఈ మార్పును మన దగ్గరి నుంచే మొదలు పెట్టాలని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే ఎక్కువ మంది యువతకు అవకాశాలు వస్తాయన్నారు. స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లోనూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనన్నారు. యువతే ఫ్యూచర్ అని.. బీసీల కోసం తన తల్లి చేస్తున్న ఉద్యమాలకు ప్రతి ఒక్కరు మద్దతునివ్వాలన్నారు.

## గాలి కాలుష్యం అరికట్టి హరిత విప్లవం సృష్టించండి:ఎంపీడీఓ



**హైదరాబాద్, అక్టోబరు 18 పెన్ పవర్:**మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శనివారం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గాలి కాలుష్యం హరిత విప్లవం కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. శిరివెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఈవో అశ్వినీ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎంపీడీఓ సి శివమల్లేశ్వరప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పలు రకాలుగా సంభవించే గాలి కాలుశ్యాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన గాలి లభించాలంటే మొక్కలు నాటి పెంచి పెద్ద చేసి పచ్చని వృక్షాలుగా సంరక్షించాలని పేర్కొన్నారు. గాలి కాలుష్యం కారణంగా సంభవించే అనారోగ్య పరిస్థితులను వివరించారు. పర్యావరణ పరిరక్షనే ధ్యేయంగా జీవిత ప్రయాణాన్ని కొనసాగించాలని అన్నారు. ఈవో అశ్విని కుమార్ మాట్లాడుతూ సుసంపన్నమైన ఆరోగ్యకరమైన స్వచ్ఛమైన గాలి భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం పలు ప్రాంతాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సూర్యనారాయణ,వార్డు మెంబర్ ముల్లా అన్వర్, జనసేన పార్టీ నేత పెసరాయి చాంద్ బాషా, అంగన్వాడి ఆశా కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కోన వెంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు



**హైదరాబాద్, అక్టోబరు 18 పెన్ పవర్:**సి.బెళగల్ మండల పరిధిలోని క్రిష్ణ దొడ్డి గ్రామ కొండపై వెలసిన శ్రీ కోన వెంకటేశ్వర స్వామికి శనివారం పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. శనివారం స్వామివారికి ప్రియమైన రోజు కావడంతో కొండపై ఆలయంలోని భూదేవి, అలివేలిమంగమ్మ సమేత శ్రీ కోన వెంకటేశ్వర స్వామి మూల విగ్రహాలకు అభిషేక పూజలతో పాటు ప్రత్యేక పుష్ప, పత్రాలతో అలంకరించి పూజా కార్యక్రమాలను చేపట్టారు. చిన్న తిరుపతిగా పేరున్న కృష్ణదొడ్డిలోని శ్రీ కోన వెంకటేశ్వరస్వామికి పూజా కార్యక్రమాలలో స్థానిక గ్రామస్తులతో పాటు సి.బెళగల్, బురాన్ దొడ్డి, పులకుర్తి, క్రిష్ణదొడ్డి, పోలకల్ ఇనగండ్ల గ్రామాలకు చెందిన భక్తులు కొండపైకి చేరి స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకున్నారు. శ్రీ కోన వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం వల్ల అనుకున్న కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకమని భక్తులు తెలిపారు. నిర్వాహకులు కొండపై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## లోకేష్ ను విమర్శించే అర్హత అమర్ నాథ్ కు లేదు

**హైదరాబాద్ పెన్ పవర్:**మంత్రి లోకేష్ ను విమర్శించే అర్హత మాజీ మంత్రి అమర్నాధ్ కు లేదని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ విశాఖ జిల్లా తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు.జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో బాబ్జి మాట్లాడారు. డేటా సెంటర్ పై అవగాహన లేకుం డా విమర్శలు చేస్తున్నారు.వైసీపీ ప్రభుత్వం హయాంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో అమర్నాధ్ డేటా తో వస్తే మేము చర్చకు సిద్ధం గా ఉన్నామని అన్నారు.అమర్నాధ్ ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు ఏ పరిశ్ర మలు తీసుకువచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.అమర్నాధ్ అదృ ష్టవశాత్తూ,గోతులు త్రవ్వి రాజకీ యాలలో ఎదిగారు.అమ ర్నాధ్ కు రాజకీయ భిక్ష పెట్టింది టీడీపీ అని గుర్తు పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు.

## పత్తి పంటలో గుప్పుమన్న అదో మాదిరి వాసన

**అదిలాబాద్. అక్టోబరు 18 పెన్ పవర్:**
తులసివనంలో గంజాయి మొక్క.. ఈ సామెతను నిజం చేశారు ముగ్గురు ప్రబుద్దులు. మనం ఎక్కడ నుంచో తెచ్చుకోవడం ఎందుకని.. ముగ్గురు వ్యక్తులు ఏకంగా.. తమ వనంలోనే గంజాయి మొక్కలను పెంచారు. ఇంకేముంది వాటిని అడ్డం పెట్టుకుని లక్షలు సంపాదించాలనుకున్నారు. కట్ చేస్తే.! పోలీసులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికి.. ఊసలు లేక్కపెడుతున్నారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ అర్బన్ మండలం బాబ్జీపేట గ్రామంలోని పత్తి పంటల్లో గంజాయి మొక్కలు సాగు చేశారు ముగ్గురు వ్యక్తులు. పక్కా సమాచారంతో పోలీసులు దాడులు చేయగా.. అక్కడున్న 32 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకుని.. సదరు నిందుతులలో ఇద్దరిని అరెస్ట్ చేశారు. మరో వ్యక్తి పరారీ ఉన్నాడు. కాగా, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## బంద్ ప్రశాంతం మంత్రి పొన్నం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా కుల సర్వే నిర్వహించి శాసన సభ లో చట్టం చేసి గవర్నర్ దగ్గర ఆమోదం నుండి రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
మార్చి 30 నుండి గవర్నర్ దగ్గరకు వెళ్ళిన బిల్లులు ఇంత వరకు ఆమోదం పొందలేదు. గ్రామ పంచాయతీ ఎన్నికలు లేక రెండు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం నిధులు రాక ఇబ్బందులు ఉంది.అన్ని రాజకీయ పార్టీల. మద్దతు బిల్లులు పాస్ చేసుకోవడం జరిగింది.నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడం,తదుపరి చర్యలు తీసుకపోవడం వల్ల అమలు జాప్యం జరుగుతుంది. న్యాయ స్థానాల్లో పోరాటాలు చేస్తాం.. హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తాం. అన్ని రకాల పోరాటాలు జరిగే సందర్భంలో. తెలంగాణ బలహీన వర్గాలు జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడి మాదిగ దండోరా ,మాల మహానాడు ,బీసీ సంఘాలు ఐక్య సమితిగా బంద్ కి పిలునిచ్చారు..వారికి అభినందనలు. బంద్ ప్రశాంతంగా జరుగుతుంది.రవాణా శాఖ మంత్రి గా అన్ని రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు బస్సులు కూడా బంద్ చేసుకోవడం జరిగిందని అన్నారు. ప్రజలకు అసౌకర్యం అయినప్పటికీ బంద్ ప్రభుత్వాల పై ప్రభావం పడడానికి ఉంటుంది. ముఖ్యంగా బండి సంజయ్,కిషన్ రెడ్డి లు ,బీజేపీ ఎంపిలంత తెలంగాణ బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు కేంద్రానికి చెప్పే ప్రయత్నాలు చేయండి. రిజర్వేషన్లు అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా బలహీన వర్గాలకు న్యాయం చేసిన రాష్ట్రంగా మీ నాయకత్వంలో ఇచ్చే ప్రయత్నం చేయండి. తెలంగాణ ప్రజల ముందు దోషిగా నిలబడే పరిస్థితి వస్తుంది. కేంద్రంలో బాధ్యత మీది..రాష్ట్రంలో మా బాధ్యత నిర్వహించాం. నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్రం ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

# వాసన్ ఆసుపత్రిలో ప్రత్యేక డ్రైవ్

**సికింద్రాబాద్. పెన్ పవర్:**
దీపావళి పండుగ అంటేనే టపాసుల మోత..అందులోనూ చిన్నారులు, పిల్లలు దీపావళి వేళ వివిధ రకాల టపాసులు పేలుస్తూ సందడిగా జరుపుకుంటారు. అదే సమయంలో జాగ్రత్తలు పాటించక కళ్లలో నిప్పురవ్వలు పడి చిన్నారులు,గాయాలపా లవుతుంటారు. దీపావళి పండుగ నేపథ్యంలో టపాసులు పేల్చే క్రమంలో 15 ఏళ్ల లోపు చిన్నారులకు కళ్లలో నిప్పురవ్వలు పడి గాయాలైతే ఉచితంగా కంటి చికిత్స అందించేందుకు ముందుకొచ్చి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సికింద్రాబాద్ వాసన్ కంటి ఆస్పత్రి వైద్యులు ఆశిష్ తెలిపారు. ఈనెల 15 నుండి 24 వరకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చిన్నారులకు చికిత్స అందించను న్నట్లు తెలిపారు. గత ఏడాది దీపావళి పండుగ సందర్భంగా కళ్లలో నిప్పురవ్వలు పడి గాయపడ్డ చిన్నారుల సంఖ్య గణనీయంగా ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మొదటిసారిగా ఇలాంటి ఉచిత కంటి చికిత్స చేస్తున్నామని, చిన్నారులు టపాసులు పెంచే క్రమంలో తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు. టపాసుల మూలంగా కళ్ళకు ఇబ్బందులు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

# లిక్కర్ స్కామ్ లో మలుపులు




**విజయవాడ, అక్టోబరు 18 పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లాలోని ములకలచెరువులో జరిగిన నకిలీ మద్యం కేసు కీలక మలుపులు తిరుగుతోంది. ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధన రావు వీడియోలో మాజీ మంత్రి, వైఎస్ఆర్‌సీపీ నేత జోగి రమేష్ సూచనల మేరకు నకిలీ మద్యం తయారు చేశానని ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజకీయ దుమారం రేగింది. జోగి రమేష్ ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు . తాను జనార్ధన రావును ఎప్పుడూ కలవలేదని, ఈ వీడియో బలవంతంగా తీయించినదని పేర్కొన్నారు.తర్వాత జనార్దన్ రావుతో.. మాజీ మంత్రి చేసిన వాట్సాప్ చాట్ వైరల్ అయింది. అయితే అది ఫేక్ అని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు.తాజాగా.. ప్రధాన నిందితులుగా ఉన్న అద్దేపల్లి జనార్దన్ రావు. జగన్మోహన్ అనే వ్యక్తులతో కలిసి ఓ వేడుకలో పాల్గొన్న ఫోటోలు వైరల్ గా మారాయి. ఎప్పుడూ కలవలేదని జోగి రమేష్ చెబుతున్నారని..ఈ ఫోటోలేమిటని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు.
ఈ కేసులో మొత్తం 22 మంది నిందితులు ఉన్నారు, వీరిలో 14 మందిని అరెస్ట్ చేశారు. స్కామ్ మాజీ వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైందని, కానీ ప్రస్తుత టీడీపీ-ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు కొనసాగించారని జనార్ధన రావు ఆరోపించాడు. ఏప్రిల్‌లో జోగి రమేష్ తనను సంప్రదించి, నకిలీ మద్యం తయారీ పునఃప్రారంభించాలని సూచించారని, ఇబ్రహీంపట్నంలో ప్రారంభించాల్సిన యూనిట్‌ను తంబళ్లపల్లికి మార్చాలని ఆదేశించారని చెప్పాడు. రమేష్ ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారని, కానీ తర్వాత విడిచిపెట్టారని ఆరోపించాడు. రమేష్ సూచనల మేరకు మీడియాకు లీక్ చేసి రైడ్ జరిగేలా చేశానని, ఇది చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని బదనాం చేయడమే లక్ష్యమని పేర్కొన్నాడు.
జనార్దన్ రావు ఎవరో నాకు తెలీదు బిబిబి జోగి రమేష్
నకిలీ మద్యం కేసు నిందితులతో జోగి రమేష్.
నకిలీ మద్యం కేసులో నిందితులు జనార్ధనరావు, అతని సోదరుడు జగన్మోహన్ రావులు ఎవరో నాకు తెలియదు అని బుకాయించిన జోగి రమేష్ ఈ ఫోటోలతో అడ్డంగా దొరికిపోయాడు
జోగి రమేష్ ఈ ఆరోపణలను పూర్తిగా ఖండించారు మరియు తనకు స్కామ్‌తో ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. “నాకు ఈ కేసుతో ఒక్క లింక్ కూడా ఉందని చంద్రబాబు నాయుడు నిరూపిస్తే, ఏ శిక్షకైనా సిద్ధం” అని అన్నారు. తాను లై డిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధమన్నారు. “జనార్ధన రావు భార్య, పిల్లలను బెదిరించి వీడియో తీయించారు. రిమాండ్ రిపోర్టులో నా పేరు లేదు” అని చెప్పారు. సీబీఐకి కేసు అప్పగించాలని డిమాండ్ చేశారు. తాజాగా విడుదలైన ఫోటోలపై జోగి రమేష్ ఇంకా స్పందించలేదు.

# శబరిమలై పాదయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని

**సికింద్రాబాద్: పెన్ పవర్:** అయ్యప్ప స్వామి మాలధారణ ఎన్నో జన్మల పుణ్యఫలం అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్ లోని గణేష్ టెంపుల్ వద్ద నుండి శబరిమల వరకు 120 మంది అయ్యప్పలు నిర్వహించే పాదయాత్ర ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ముందుగా ఆలయ పండి తులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం వినాయకుడిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. పూజల అనం తరం అయ్యప్ప స్వాముల పాదయాత్ర ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. గత 18 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం పాదయాత్ర గా శబరిమల కు వెళ్ళి అయ్యప్పస్వామి ని దర్శించుకోవడం జరుగుతుందని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి పాదయాత్ర బృందం సభ్యుడు వెంకటేష్ యాదవ్ జాదవ్ తెలిపారు. నవంబర్ 23 వ తేదీన శబరిమల కు చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, ఆకుల హరికృష్ణ, నాగులు, ఓదెల సత్యనారాయణ, హన్మంతరావు ఉన్నారు.

# కలివిడిగా రాజకీయ పార్టీలు ప్రశాంతంగా ముగిసిన బీసీ సంఘాలబంద్

**హైదరాబాద్ పెన్ పవర్:**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని చేపట్టిన బంద్ కొనసాగుతోంది. బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపునకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించడంతో జనజీవనం స్తంభించిపోయింది. రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోయింది. ప్రైవేటు క్యాబ్, ఆటోలు మాత్రమే రోడ్లపై తిరుగుతున్నాయి. వివిధ ప్రాంతాల్లో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర కీలక నేతలు పాల్గొని బంద్‌కు మద్ధతుగా నిలిచారు. ఆర్టీసీ బస్‌లు పూర్తిగా డిపోలకే పరిమితం అయ్యాయి. విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. వాణిజ్య సంస్థలను కూడా పూర్తిగా బంద్ చేశారు. వ్యాపారాలు ఆగిపోయాయి.

బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన రాజకీయ పార్టీలు తమ ప్రత్యేక అజెండాలను బయట పెట్టాయి. తమ వాదన ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించాయి. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ బీసీ కాంగ్రెస్ నేతలతో కలిసి నిరసనల్లో పాల్గొన్నారు. కేంద్రం తీరుపై, బీజేపీ నాయకుల వ్యవహార శైలిపై మండిపడ్డారు. అదే టైంలో బీఆర్ఎస్ నేతల విమర్శలకు కూడా కౌంటర్ ఇచ్చారు. పీసీసీ చీఫ్‌తోపాటు పలు ప్రాంతాల్లో మంత్రులు కూడా బంద్‌లో పాల్గొన్నారు.

బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా బీసీ బంద్ జరిగిందన్నారు మంత్రి వాకిటి శ్రీహరి. ఆర్టీసీక్రాస్ రోడ్ పక్కన ముషీరాబాద్ డిపో2 వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారాయన. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బీసీ 42% రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పని బిల్లులను కేంద్రం వెంటనే ఆమోదం తెలిపి 9%ష్ట్ర% షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో బీసీ రిజర్వేషన్ల కోసం జరుగుతున్న బంద్ లో పాల్గొన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఆయన కూడా కేంద్రంపై మండిపడ్డారు.

బిసిల బంద్‌లో బీఆర్ఎస్ తరఫున మాజీమంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్ రోడ్లపైకి వచ్చారు. ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద ధర్నాలో పాల్గొన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణలో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఇద్దరికీ బీసీల పట్ల చిత్తుద్ధి లేదని ఆరోపించారు. ఇప్పటికైనా తప్పులు సరిదిద్దుకొని బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.




బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ చెప్పారని విమర్శించారు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్. అన్నీ తెలిసి కూడా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని అభిప్రాయపడ్డారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్ల పాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్ తో రాజ్యాంగంలో 9 వ షెడ్యూల్ లో చేర్చారని తెలిపారు. తెలంగాణలో కూడా కేసీఆర్ ఒకసారి సర్వే చేశారని, బీసీ కమిషన్ వేశారన్నారు. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేసిందే తప్ప నిజాయితీ లేదని ఆరోపించారు. తీసిన లెక్కలు కూడా తప్పులు తడకలుగా ఉన్నాయని 52 శాంతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేవన్నీ అబద్ధం అయితే రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ సవాల్ చేశారు ఈటల. వీటిపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని ప్రకటించారు. బీసీలు మేమెంతో మాకంత కావాలి అనే నినాదం చేస్తున్నారని యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో ఉన్నామని పేర్కొన్నారు. ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్నంత కాలం ఆ కుటుంబం వారికే అధికారం దక్కుతుందని ఆ కుటుంబానికే మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేక పోయారన్నారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8 మంది మంత్రులుండాలని కానీ ముగ్గురే ఉన్నారని ఎత్తి చూపారు. వారికి కూడా చిన్న శాఖలు ఇచ్చారని విమర్శించారు. తెలంగాణలో బీసిని సీఎం చేస్తా అని మోదీ ప్రకటించారని... ఆయన మంత్రిమండలిలో 27 మంది %ాదీజ%లు ఉన్నారని తెలిపారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరన్నారు ఈటల. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి అమలు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ అనికొనియాడారు. ఈ బంద్‌కి పిలుపు ఇచ్చింది బీసీ జెఏసి అని కానీ ఇందులో అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి కల్పించారన్నారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని, బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని వివరించారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థల్లో మాత్రమే కాదు.ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం జరిగింది. ఇందులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు. గంటపాటు ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు. ఇక్కడ కవిత మాట్లాడుతూ... బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారని పేర్కొన్నారు. " రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్‌కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉంది. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ బందకు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయి. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారు. బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారు.స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతాం. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాలి. యూనైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జాగృతి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. బీసీ బంద్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నా. బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా టెక్నికల్ గా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించటం లేదు. ఈ కారణంగానే బీసీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో తీర్పులు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ రూల్స్ ప్రకారం జనగణన నిర్వహించలేదు. జీవో 9 విషయంలో కూడా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదు. అందుకే కోర్టు జీవో ను కొట్టేసింది. బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదు.

" అని అన్నారు. ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరగాల్సినంత తొందర ఏముందని కవిత ప్రశ్నించారు. "మహారాష్ట్ర, తమిళనాడు లో 5 ఏళ్ల వరకు ఎన్నికలు జరగలేదు. బీసీలకు రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలి. సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వారిని ఇబ్బంది పెడుతోంది." బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన పార్టీలు చిత్తశుద్ధి పనిచేయాలని కవిత డిమాండ్ చేశారు.ఇలా బీసీ సంఘాలు పిలుపునిచ్చిన బంద్‌లో తప్పనిసరి పరిస్థితుల్లో పార్టీలు భాగమయ్యాయి. ఈ పార్టీల్లో అధికారంలో ఉన్న వారు కూడా ఉండటం జనాలను ఆశ్చర్యపరుస్తోంది. చట్టాలు చేసి బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు బంద్‌లో పాల్గొనడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. సమస్యను పరిష్కరించాల్సిన వాళ్లే రోడ్డుపైకి వస్తే అసలు బంద్ ఉద్దేశం ఏంటని అయోమయంలో పడుతున్నారు.

# బీసీ రిజర్వేషన్ల కోసం మరో ఉద్యమం

**హైదరాబాద్ పెన్ పవర్:**దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ పార్టీలు ఈ బంద్ కు మద్దతు తెలపడం అంటే హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్టు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తది. రాజకీయ సంక్షోభం సృష్టిస్తేనే బీసీల రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతుంది" అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్ కు కవిత మద్దతు ప్రకటించారు. తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ నాయకులతో కలిసి శనివారం (అక్టోబర్ 18న) ఉదయం ఖైరతాబాద్ చౌరస్తాలో భారీ మానవహారం నిర్మించారు. గంటపాటు ఆందోళన చేసి బీసీలకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీ లు పదే పదే మోసానికి పాల్పడుతున్నాయి. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ లు బీసీ బంద్ కు మద్దతు తెలపటం నవ్వులాటలా ఉంది. బీజేపీ, కాంగ్రెస్ ల తీరు హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్టు అనిపిస్తుంది. బీసీ రిజర్వేషన్ల పై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు ప్రధాని కాళ్లు పట్టుకొనైనా రిజర్వేషన్లు సాధించాలి. 8 మంది ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తుంది. త్యాగాల ద్వారా తెలంగాణ ఏర్పడింది. అదే విధంగా బీజేపీ ఎంపీల పదవుల త్యాగాలతోనే బీసీ రిజర్వేషన్లకు తొలి అడుగు పడుతుంది. బీజేపీ ఎంపీలు నిర్లక్ష్యం వహిస్తే వారి ఇళ్లను దిగ్భంధిస్తాం. కాంగ్రెస్ పార్టీ కూడా స్వాంతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం చేస్తుందని' మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్ల కోసం పార్లమెంట్ లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా కాంగ్రెస్ ఎంపీలు ఎందుకు మాట్లాడం లేదని ప్రశ్నించారు. జనగణన సహా అన్ని అంశాల్లో ఇక్కడి కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తుందని కవిత అన్నారు. ఒకసారి 42 శాతం రిజర్వేషన్లు అని మరోసారి సవరణ అని, మరోసారి జీవో అంటూ మూడు సార్లు కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో టెక్నికల్ గా సరైన వాదనలు వినిపించకపోవటంతోనే కోర్టులలో వ్యతిరేక తీర్పులు వస్తున్నాయన్నారు. జీవో 9 విషయంలో కూడా ప్రభుత్వం సరైన వాదనలు వినిపించకపోవటంతోనే ఆ జీవోను కోర్టు కొట్టివేసిందన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమం చేపడతామని కవిత అన్నారు. తెలంగాణ బీసీ బిడ్డలు రిజర్వేషన్ల కోసం పంతం పట్టారని చెప్పారు. వారి పంతం దేశంలోని బీసీలందరికీ మేలు జరిగేందుకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. తెలంగాణలో ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరగాల్సిన అవసరమేముందని కవిత ప్రశ్నించారు. మహారాష్ట్రలో 5 ఏళ్లు, తమిళనాడు లో 10 ఏళ్ల పాటు ఎన్నికలు జరగలేదని... రిజర్వేషన్లు వచ్చాకే అక్కడ ఎన్నికలు నిర్వహించారని గుర్తు చేశారు. బిల్లులు చేయాల్సిన పార్టీలు బంద్ లో పాల్గొనటమేమిటని ప్రశ్నించారు. తమ లాంటి ప్రజాసంఘాలు పోరాటాలు చేస్తాయని... అధికారంలో ఉన్న పార్టీలు చట్టాలు చేయాలని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ లు బీసీ రిజర్వేషన్ల విషయంలో తెలివిగా మోసానికి పాల్పడుతున్నాయని మండిపడ్డారు. ఇకనైనా ఈమోసాలను ఆపి... చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్లు అమలు చేయించాలని డిమాండ్ చేశారు. యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ మాట్లాడుతూ.. బీసీలు రాజ్యాధికారం కోసం 78 ఏళ్లుగా కొట్లాడుతున్నారని.. రాజకీయ పార్టీలు తమను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రపతి బిల్లులు పాస్ చేయకుండా బీజేపీ నాటకాలు ఆడుతుంటే, కాంగ్రెస్ పార్టీ డ్రామాలు చేస్తుందన్నారు. కులగణన చేయకుండా బీఆర్ఎస్ కూడా బీసీలను మోసం చేసిందన్నారు.